క్లుప్తంగా

## శివ్వంపేటలో ప్రారంభమైన ధనలక్ష్మి జాతర



ఆలయంలో కొలువైన ధనలక్ష్మీ అమ్మవారు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రమైన శివ్వంపేటలో కొలువైన ధనలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవం గురువారం ప్రారంభమైంది. ఏటా జాతర నిర్వహిస్తారు. అందులో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించడంతో పాటు, పోతరాజు గావు, బండ్లు, బోనాల ఊరేగింపు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకుడు ఇసుగారి నర్సయ్య తెలిపారు.

## ఆకట్టుకున్న కుస్తీ పోటీలు



కుస్తీపోటీలో మల్లయోధులు

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని బుజ్రాన్‌పల్లి గ్రామంలో వేంకటేశ్వర స్వామి వార్షికోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. రెండో రోజు గురువారం ఆలయ ఆవరణలో కుస్తీ పోటీలను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి మల్లయోధులు కుస్తీ పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## నేడు కాంగ్రెస్ నాయకుల సమావేశం

కొండపాక(గజ్వేల్): కాంగ్రెస్ పార్టీ కొండపాక, కుకునూరుపల్లి మండలాల ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం గజ్వేల్‌లోని ప్రజ్ఞా గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగారావు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా నిర్వహించే సమావేశానికి ఎన్నికల నిర్వహణ ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖ, మంత్రి దామోదర రాజనర్సింహ, అభ్యర్థి నీలం మధు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి హాజరవుతారన్నారు.

## యువగర్జనను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు మహేష్ రెడ్డి

మిరుదొడ్డి(దుబ్బాక): మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్‌లో జరిగే విద్యార్థి యువజన గర్జన, సోషల్ మీడియా సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు తీపిరెడ్డి మహేష్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మిరుదొడ్డిలో ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. యువగర్జనకు విద్యార్థులు, యువకులు అధిక సంఖ్యలో విచ్చేసి బీఆర్ఎస్ సత్తా చాటాలని కోరారు. కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ అహ్మద్, యూత్ మండల అధ్యక్షుడు చార్వాక కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

చేగుంట(తూప్రాన్): బాధిత కుటుంబానికి దశదిన కర్మ కోసం దాత పరంజ్యోతి గురువారం ఆర్థిక సాయం అందించారు. చేగుంట గ్రామానికి చెందిన కర్రె బాలయ్య ఇటీవల మృతి చెందాడు. పేదరికంతో ఉన్న బాలయ్య కుటుంబానికి దాత ఆర్థిక సాయంతో పాటు బియ్యం అందించారు. వెంకటి, తిరుపతి, శ్రీనివాస్, రఘురాం,తదితరులు ఉన్నారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని అంతక్కపేట గ్రామానికి చెందిన విద్యాసాగర్ ఇటీవల హుస్నాబాద్‌లోని ఎల్లమ్మ చెరువులో పడి మృతి చెందాడు. గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన విద్యుత్ శాఖ ఉద్యోగులు రూ.1.30 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. రూ.లక్ష కుమార్తె పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

జిల్లా వ్యాప్తంగా గురువారం రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలు ఉదయమే ఈద్గాలో ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



రామాయంపేటలో ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



శివ్వంపేటలో ..



నిజాంపేటలో ..



రేగోడ్‌లో..



వెల్దుర్తిలో ..



కౌడిపల్లిలో ఈద్గావద్ద ..



మనోహరాబాద్‌లో ఈద్గా వద్ద ..



చిన్నశంకరంపేట మండల కేంద్రంలో..



కౌడిపల్లి(నర్సాపూర్): వెంకట్రావ్‌పేటలో..



పెద్దశంకరంపేట(మెదక్): జూకల్ ఈద్గాలో ..



హవేళిఘణాపూర్ మసీదులో..



టేక్మాల్‌లో..



చేగుంట ఈద్గా వద్ద ..



చిలప్‌చెడ్(నర్సాపూర్): బండపోతుగల్‌లో ప్రార్థనలు



తూప్రాన్‌లో..

## వైభవంగా పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవం

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో గురువారం ఘనంగా పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా రెండో రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఆలయంలో మహా చండీ, మంటపారాధన, అవాహితా దేవత, హోమాలు, మూల విగ్రహ హోమాలు, అన్నప్రసాద, పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు పంజా బాబు, గెరిగంటి బాబు, జాల పోచయ్య, పంజా మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేట పెద్దమ్మతల్లి ఆలయంలో చండీ హోమం చేస్తున్న భక్తులు

# బీజేపీ ఇంటింటి ప్రచారం



ఎల్లుపేటలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు



పెద్దశంకరంపేటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో బీజేపీ మండల అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో పెద్దశంకరంపేటలో బీజేపీ అభ్యర్థి బీ.బీ.పాటిల్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోణం విఠల్ మాట్లాడుతూ.. మరోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్టీ కార్యకర్తలు బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో శ్రావణ్, సూర్యప్రకాష్, అనిల్, సుభాష్, భూషణం, సురేందర్‌రెడ్డి తదితరులున్నారు.

**బీజేపీ నాయకుల ఇంటింట ప్రచారం**

టేక్మాల్(మెదక్): లాభార్థి సంపర్క్ అభియాన్‌లో భాగంగా మండల బీజేపీ నాయకులు మండలంలోని ఎల్లుపేట, బొడగట్టులో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింట తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలతో కలుగుతున్న ఉపయోగాలను వివరించారు. కమలం గుర్తుకు ఓటు వేసి, జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీపాటిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నవీన్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సిద్ధిరాములు, ఉపాధ్యక్షుడు రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లుపేట రాజు, యువ మోర్చా అధ్యక్షులు పవన్, బీసీ మోర్చా మండల అధ్యక్షుడు శేఖర్, నాయకులు అశోక్, రాములు, అంబయ్య, నర్సింలు, నాగరాజు, లోహిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయం చుట్టూ షెడ్డు ఏర్పాటు

శివ్వంపేట(నర్సాపూర్): ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన సికింద్లాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం చుట్టూ దాతలు షెడ్డు ఏర్పాటు చేస్తున్నారు. కొనేరు పక్కనున్న ఆలయం చుట్టూ భక్తులు ప్రదక్షిణలు చేసేందుకు గాను హైదరాబాదుకు చెందిన సోదరులు పల్నాటి నర్సింగరావు, శ్రీనివాస్, రాకేశ్‌లు వారి తల్లి జ్ఞాపకార్థం 4 లక్షలతో రేకుల షెడ్డు ఏర్పాటు చేయిస్తున్నారు. గుట్టపై కొలువైన లక్ష్మీనర్సింహస్వామి ఆలయం వద్ద కూడా భక్తుల సౌకర్యార్థం దాతలు షెడ్డు నిర్మిస్తున్నట్లు ఈఓ శశిధర్, ప్రధాన అర్చకులు ధనుంజయ్‌శర్మ తెలిపారు.



ఆలయం చుట్టూ ఏర్పాటు చేస్తున్న షెడ్డు

## మానేపల్లిలో కనుల పండువగా ఎల్లమ్మ జాతర

వెల్దుర్తి(తూప్రాన్): మండల పరిధిలోని మానేపల్లి గ్రామంలో ఎల్లమ్మ ఉత్సవాలు కనుల పండువగా నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు బండ్లు, బోనాల ఊరేగించారు. ఈ ఉత్సవాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు సుహాసినిరెడ్డి, నరేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## కుల మతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉండాలి

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్ రూరల్: కుల మతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రంజాన్ పండుగ సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని నమోజ్ గడ్డ ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సైతం రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలకు హాజరయ్యారు. అలాగే పీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు మురళీధర్ యాదవ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## రేపు ముత్యాలమ్మ దేవాలయం వార్షికోత్సవాలు

కౌల్చారం(నర్సాపూర్): మండలంలోని సంగాయిపేట గ్రామ ముత్యాలమ్మ దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఈనెల శనివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్థానిక మంజీర నది నుంచి జలాలను తీసుకొచ్చి అమ్మవారికి అభిషేకం, అలంకరణ పూజలు నిర్వహించనున్నారు. దేవాలయ ఆవరణలో సామూహిక కుంకుమార్చన, అన్నదానం ఉంటుందని తెలిపారు. వేడుకలకు రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద స్వామి హాజరుఅవుతున్నట్లు పేర్కొన్నారు.



వేడుకలకు ముస్తాబైన దేవాలయం

## పెద్దమ్మ ఉత్సవాలకు రావాలని ఆహ్వానం

తొగుట(దుబ్బాక): మండలంలోని లింగాపూర్ శ్రీపెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణ ఉత్సవాలకు రావాలంటూ కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు, దుబ్బాక ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక గురువారం అందజేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఒకప్పుడు ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ నుండి బీసీ బిడ్డగా తనను ఆదరించి గెలిపించాలని కోరారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన అవినీతిమయంగా మారిందని ఆరోపించారు. బీజేపీ మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెడుతోందని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు.



ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

## మెదక్ తరలివెళ్లిన బీజేపీ శ్రేణులు

తొగుట(దుబ్బాక): మెదక్ పట్టణంలో నిర్వహిస్తున్న బీజేపీ పార్లమెంటరీ విస్తృత స్థాయి సమావేశానికి మండల నాయకులు గురువారం తరలివెళ్లారు. చందాపూర్ మాజీ సర్పంచ్ నర్సింహులు యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యనాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు దాటినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.



తొగుటలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

# బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

జిల్లా వ్యాప్తంగా గురువారం భారతీయ సామాజిక కార్యకర్త జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, సమాజ అభివృద్ధిలో మహిళలు భాగస్వామ్యం కావాలనే ఉద్దేశ్యంతో మహిళల విద్యపై ఎనలేని కృషిచేసిన గొప్పవ్యక్తి అని కొనియాడారు.



హవేళిఘణాపూర్(మెదక్): బాలికల పాఠశాలలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



నిజాంపేటలో ..



తూప్రాన్‌లో ..



రామాయంపేటలో ..



కౌడిపల్లి(నర్సాపూర్): తునికి ఎంజేపీ గురుకుల పాఠశాలలో..



టేక్మాల్‌లో..



వెల్దుర్తిలో..



మనోహరాబాద్‌లో ..



మెదక్ కలెక్టరేట్: కేవల్ కిషన్ భవన్‌లో ..



మెదక్‌జోన్: టీఎన్‌జీవో భవన్‌లో..



చేగుంటలో..